తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శుక్రవారం

04 సెప్టెంబర్ 2026

Follow :







# గడీల పాలనకు చరమగీతం పాడి..

# 1000 రోజులు

## బీఆర్ఎస్‌కు అధికారం పగటి కలే...

- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పాలన డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్
- బోడుప్పల్ భారీ ర్యాలీ.. ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**బోడుప్పల్-జనంసాక్షి**

రాష్ట్రంలో గడీల పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలన ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయ్యాయని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఈ వెయ్యి రోజుల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. గురువారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఉప్పల్ బస్ డిపో వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ పేదలకు ఎక్కడ ఇళ్లు ఇచ్చారో ప్రజలకు తెలుసని విమర్శించారు. పాలనను పక్కనపెట్టి ఫామ్‌హౌస్‌కే పరిమితమైన చరిత్ర బీఆర్ఎస్ నాయకత్వానిదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాలకు సమానంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించడమే కాకుండా, సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కులగణన చేపట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అధికారం దూరం కావడంతో బీఆర్ఎస్ నాయకులు నిరాశ, అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక బీఆర్ఎస్‌కు అధికారం అనేది పగటి కలగానే మిగిలిపోతుందని అన్నారు.





**మల్లారెడ్డి 'ఐటమ్ గర్ల్'లా వ్యవహరిస్తున్నారు :అజయ్ యాదవ్**

గత పన్నెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధిగా ఉన్న మల్లారెడ్డి బోడుప్పల్‌లోని భూ సమస్యలకు ఎందుకు పరిష్కారం చూపలేకపోయారని ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు వక్ఫ్ భూముల సమస్యకు పరిష్కారం చూపుతానంటూ బాండ్ పేపర్ రాసిచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందిన విషయాన్ని మల్లారెడ్డి మరిచిపోయారా అని మండిపడ్డారు. ఇంతకాలం ప్రజా జీవితంలో ఉండి ప్రజలకు అవసరమైన ఒక్క మేలు అయినా చేశారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, సొంత ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే శ్రద్ధ చూపారని ఆరోపించారు. కార్యక్రమాల్లో సినిమాల్లోని 'ఐటమ్ గర్ల్' మాదిరిగా డ్యాన్సులు చేయడం, ఈలలు వేయడం తప్ప ప్రజా సమస్యలపై ఎప్పుడైనా చిత్తశుద్ధితో స్పందించారా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడుప్పల్ సర్కిల్ అభివృద్ధి కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అజయ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్, చెంగిచెర్ల, మేడిపల్లి,పీర్జాదిగూడ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బొమ్మకు కళ్యాణ్ కుమార్, పోగుల దిలీప్ రెడ్డి,బండి శ్రీరాములు, తుంగతుర్తి రవి, మాజీ కార్పొరేటర్లు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కొత్త చందర్ గౌడ్,రాసాల వెంకటేష్ యాదవ్, బింగి జంగయ్య యాదవ్, సుమన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కొత్త సుశాంత్ గౌడ్, ఫకీర్ హరినాథ్ రెడ్డి, ఎండీ అఫ్జల్, ఆసర్ల బీరప్ప, మహిళా అధ్యక్షురాలు గజ్జి సమత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి బీజేపీ కౌన్సిలర్ల వినతి

## వెంటనే పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశం



**తాండూరు సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రధాన కూడలి వద్ద గల బీసీ స్మశాన వాటిక దుస్థితిపై బీజేపీ కౌన్సిలర్లు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.స్మశాన వాటికలో పేరుకుపోయిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించి, అంత్యక్రియలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం వెంటనే ఇంటర్నల్ రోడ్లు, కాంపౌండ్ వాల్, మురుగునీరు లోపలికి రాకుండా డ్రైనేజ్ వ్యవస్థ, లైటింగ్ వ్యవస్థ, మెయిన్ గేట్ మరియు షెడ్డును నిర్మించాలని కోరుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డితో కలిసి తాండూరు బీజేపీ ఫ్లోర్ లీడర్, 28వ వార్డు కౌన్సిలర్ నాగారం మల్లేశం, 23వ వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్, 33వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి లు మెమోరాండం సమర్పించారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి , స్మశాన వాటిక అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డిని ఆదేశించారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03 ( జనంసాక్షి) :** వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14న ఉత్సవాలు ప్రారంభమై.. 25న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండపాలు, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడ్లు, సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జన మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, వేలాడుతున్న విద్యుత్ తీగలు, ప్రమాదకర చెట్లు తొలగించాలని సూచించారు. మండపాల వద్ద పారిశుద్ధ్యం, ఫాగింగ్, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేసి గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు, డీసీపీలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






## తాండూర్‌కు గర్వకారణం - రాకేష్ గురూజీకి అంతర్జాతీయ వేదికపై డాక్టరేట్ ప్రదానం

### అమ్మవారి ఆశీస్సులుగా భావిస్తున్నా : రాకేష్ గురూజీ

**తాండూరు సెప్టెంబర్ 3 (జనంసాక్షి)** తాండూరు కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాకేష్ గురూజీకి అరుదైన, అంతర్జాతీయ గౌరవం లభించింది. తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్ లో ఇటీవల నిర్వహించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ అచీవ్మెంట్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. ఆధ్యాత్మిక, సామాజిక రంగాలలో ఆయన అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు దేశాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ గురూజీ మాట్లాడుతూ తనకు లభించిన ఈ గౌరవాన్ని అమ్మవారి ఆశీస్సులుగా భావిస్తున్నానని అన్నారు. తనకు ఈ గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు. రాకేష్ గురూజీకి డాక్టరేట్ లభించడంపై తాండూర్, వికారాబాద్ జిల్లా వాసులు, ఆయన అనుచరులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలం

### 22 ఏ జాబితాలో ఉన్న భూములకు త్వరలోనే విముక్తి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మల్కాజిగిరి సెప్టెంబర్ 3 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం తన వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. గురువారం మల్లికార్జున నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మైదానంలో గౌతంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో స్థానికులతో 22 ఏ భూముల నిషేధిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మల్లికార్జున నగర్‌లోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) భూముల సమస్యను జీవో 118 ప్రకారం త్వరితగతిన పరిష్కరిస్తామని, జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూముల్లో నివాసముంటున్న ప్రజలకు త్వరలోనే విముక్తి కల్పిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 22ఏ జాబితాలో ఉన్న భూముల సమస్యపై ఇప్పటికే ఉన్నతాధికారులు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. గౌతంనగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద త్వరలోనే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని వెల్లడించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్ యాదవ్ స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నార్సింగి సర్కిల్‌లో 5, 6 తేదీల్లో మెగా హియరింగ్

### నార్సింగ్ సర్కిల్ డీసీ జి. లక్ష్మారెడ్డి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్3(జనంసాక్షి) :** నార్సింగి సర్కిల్45 పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్నా హియరింగ్‌కు హాజరుకాని ఓటర్ల కోసం ఈ నెల 5, 6 తేదీల్లో మెగా హియరింగ్ నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి తెలిపారు. సంబంధిత ఓటర్లు నోటీసుల్లో పేర్కొన్న హియరింగ్ కేంద్రాలైన మణికొండ, నెక్నాంపూర్ కమ్యూనిటీ హాళ్లు, నార్సింగి సర్కిల్ కార్యాలయం, కోకాపేట వార్డు కార్యాలయాల్లో హాజరై సరైన ధ్రువపత్రాలు సమర్పించాలని ఆయన సూచించారు. సకాలంలో ధ్రువపత్రాలు సమర్పించని వారి ఓటు తొలగించబడుతుందని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్‌డబ్ల్యూఏలు ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు.

# గణేష్ మండపాల వద్ద ఆగడాలు చేస్తే ఖబడ్దార్!

### డీజేలకు అనుమతి లేదు.. డ్రగ్స్, మద్యం, ఈవ్‌టీజింగ్‌కు దూరంగా ఉండాలి: జూబ్లీహిల్స్ డీసీపీ రమణారెడ్డి




జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 3 **(జనంసాక్షి) :** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసులకు, వివిధ శాఖల అధికారులకు సహకరించాలని జూబ్లీహిల్స్ డీసీపీ రమణారెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో మండపాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం మధురానగర్ సిద్ధార్థ కమ్యూనిటీ హాల్‌లో గురువారం నిర్వహించారు. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ సంతోష్ రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ రమణారెడ్డి మాట్లాడుతూ.. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత గణేష్ కమిటీ నిర్వాహకులపైనే ఉందన్నారు. ఉత్సవాల సమయంలో ఈవ్‌టీజింగ్, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. మండపాల వద్ద బందోబస్తు కోసం ఆన్‌లైన్‌లో ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ప్రతి మండపం సమీపంలో షీ టీమ్స్‌తో పాటు ఈగల్ టీమ్స్ నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా గొడవలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఏమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. జోనల్ కమిషనర్ సంతోష్ రాథోడ్ మాట్లాడుతూ.. గణేష్ మండపాల వద్ద పారిశుధ్య నిర్వహణకు అవసరమైన శానిటైజర్లు, బ్లాక్ కవర్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని నిర్వాహకులకు సూచించారు. ఉత్సవాల సందర్భంగా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో ఏసీపీలు, అడిషనల్ ఏసీపీలు, జూబ్లీహిల్స్ జోన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, జీహెచ్ఎంసీ, వైద్య, విద్యుత్ శాఖల అధికారులు,



## రైతుబంధు కేసీఆర్.. రాబందు రేవంత్!

### యాచారం రైతు సదస్సులో కాంగ్రెస్ పై మంచిరెడ్డి ఫైర్

### యాచారంలో ఫార్మాసిటీ రద్దు హామీ ఏమైంది?

**యాచారం, ఆగస్టు 27 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా యాచారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ అధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ రైతుబంధు అయితే రేవంత్ రాబందులా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 1000 రోజులు దాటినా ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయలేదని మండిపడ్డారు. రైతుబంధు, రైతుబీమా, యూరియా కొరత, వరి బోనస్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 22-ఏ పేరుతో రైతులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. యాచారంలో ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చి, మాట తప్పి రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తు వెంకట రమణా రెడ్డి, వంగేటి లక్ష్మా రెడ్డి, మొద్దు అంజి రెడ్డి, దండెం రామ్ రెడ్డి, , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్చ బాషా, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బొంరాస్ పేట మండలంలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**బొంరాస్‌పేట, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల, బోజన్నగడ్డతండ, బొంరాస్ పేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలల్లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా గోపిక కృష్ణుని వేషాధారణలో విద్యార్థులు అలరించారు. అనంతరము ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని అబ్బురపరిచారు. ఆయా కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి, చంద్రకళ కరస్పాండెంట్ నర్సింలు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు పోలీసులకు సహకరించాలి

### మండపాల నిర్వాహకులకు ఎస్ఆర్ నగర్ ఏసీపీ రమణారావు సూచన.. డీజేలకు అనుమతి లేదని స్పష్టం




**ఎస్ఆర్‌నగర్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్ఆర్ నగర్ ఏసీపీ రమణారావు సూచించారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో మండపాల నిర్వాహకులతో గురువారం ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఈవ్‌టీజింగ్, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని కోరారు. మండపాల వద్ద బందోబస్తు కోసం నిర్వాహకులు ఆన్‌లైన్‌లో ముందస్తుగా దరఖాస్తు చేసుకుని పోలీసుల సహకారం పొందాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం పరిసరాల్లో షీ టీమ్స్‌తో పాటు ఈగల్ టీమ్స్ నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా గొడవలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని ఏసీపీ రమణారావు స్పష్టం చేశారు.

# గర్భిణీల పేరుతో భారీ దోపిడీ

### ఐదేళ్లుగా అదే తంతు - ఫిర్యాదులిచ్చినా పట్టించుకోని ఉన్నతాధికారులు



**యాచారం, ఆగస్టు 27 (జనం సాక్షి)**యాచారం మండలంలో దారుణమైన అవినీతి భాగోతం వెలుగుచూసింది. అమాయక గర్భిణీ స్త్రీల పేరుతో ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం స్థానికంగా కలకలం రేపుతోంది. గర్భిణీలుగా లేని మహిళలను ఉన్నట్లుగా చూపిస్తూ దొంగ రికార్డులు సృష్టిస్తున్నారు. ఈ వ్యవహారం మొదట తులేకుర్దు, ధర్మన్నగూడ గ్రామాల్లో బయటపడింది. ఒక్క ధర్మన్నగూడ గ్రామంలోనే 15 మందికి పైగా ఇలాంటి నకిలీ గర్భిణీల పేర్లను అధికారికంగా నమోదు చేసినట్లు తెలిసింది.గర్భం లేకపోయినా, ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఇది ఒకటి రెండు నెలల కథ కాదు, గత ఐదేళ్లుగా ఇదే దందా నిరంతరాయంగా సాగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ మొత్తం కుంభకోణం వెనుక ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ల హస్తం ఉందని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఎవరు గర్భిణీ, ఎవరు కాదు అనేది వారికే తెలుస్తుంది. వారే ఈ బోగస్ పేర్లను సృష్టిస్తున్నారని, వారికి స్థానిక ఆరోగ్య కేంద్రంలోని కొందరు సిబ్బంది సహకరిస్తున్నారని అంటున్నారు.ఈ విషయంపై ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు వాపోతున్నారు. అధికారులు మొక్కుబడిగా వచ్చి తూతూ మంత్రంగా విచారణ చేసి వెళ్తున్నారే తప్ప, లోతుగా విచారించడం లేదు. దీంతో ఈ అక్రమాల్లో వచ్చే వాటాల్లో పై అధికారులకు కూడా వాటా ఉందా అనే అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి.రెండు చిన్న గ్రామాల్లోనే ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరిగితే, యావత్ యాచారం మండలం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎన్ని కోట్లు దోచుకున్నారో ఊహించడానికి కూడా వీలులేకుండా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ స్పందించి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి, ఈ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 22-ఏ జాబితా నుంచి కాలనీలను తొలగించాలి

### మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి డిమాండ్



**అల్వాల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** అల్వాల్‌లోని వేణుగోపాల్‌నగర్, ఎగ్జిక్యూటివ్ కాలనీల్లో గురువారం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి కాలనీవాసులతో సమావేశమయ్యారు. 192, 193 డివిజన్ల పరిధిలోని పలు కాలనీల స్థిరాస్తులు 22-ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో ఆస్తుల కొనుగోలు, విక్రయాలు, రిజిస్ట్రేషన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె అడిగి తెలుసుకున్నారు. సంబంధిత కాలనీలను 22-ఏ జాబితా నుంచి తొలగించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 22-ఏ జాబితాలో ఆస్తులు ఉండటం వల్ల వాటి లావాదేవీలు, రిజిస్ట్రేషన్ల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు శాంతి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె వారికి అవగాహన కల్పించారు. కాలనీలను నిషేధిత జాబితా నుంచి తొలగించేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాలనీవాసులు సాహూ, సరిత, మధుసూదన్‌రావు తదితరులతో పాటు బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌గౌడ్, సురేష్, చరణ్‌గిరి, యాదగిరిగౌడ్, హనుమంతు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. 22-ఏ జాబితా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీల ఆస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, ప్రజలకు ఆస్తుల లావాదేవీల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# విద్యార్థుల భద్రతపై 'షీ టీమ్స్' అవగాహన

### రామాంతపూర్ జెడ్‌పీహెచ్ఎస్‌లో ప్రత్యేక కార్యక్రమం

### సైబర్ నేరాలు, లోన్ యాప్‌లు, బాలల భద్రతపై అవగాహన



**ఉప్పల్, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసాన్ని కల్పించేందుకు షీ టీమ్స్ ఉప్పల్ ఆధ్వర్యంలో రామాంతపూర్‌లోని జెడ్‌పీహెచ్ఎస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్కాజ్‌గిరి పోలీసుల మద్దతుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.షీ టీమ్స్ పనితీరు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, లోన్ యాప్‌ల వల్ల ఎదురయ్యే సమస్యలు, మానవ అక్రమ రవాణా నివారణ, లింగ సమానత్వం, సీసీటీవీ భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాలలపై వేధింపుల నివారణ, ర్యాగింగ్ నిరోధం, బాలల సంరక్షణకు సంబంధించిన జేజే చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థుల భద్రతకు ఉపయోగపడే టీ-సేఫ్ యాప్, సిడీఈడబ్ల్యూ కౌన్సెలింగ్ కేంద్రాల సేవలు, అవసరమైన సందర్భాల్లో ఎవరిని సంప్రదించాలి అనే విషయాలను కూడా వివరించారు. ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు ఎదుర్కొనే పరిస్థితుల్లో లిలి'గుడ్ టచ్--బ్యాడ్ టచ్'లిలిను గుర్తించడం, అనుమానాస్పద పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను ఆశ్రయించడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయా అంశాలకు సంబంధించిన కేస్ స్టడీలను వివరించడంతో పాటు అవగాహన వీడియోలను విద్యార్థులకు ప్రదర్శించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపులు, ర్యాగింగ్, బాలలపై దాడులు వంటి ఘటనల్లో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.విద్యార్థులు భద్రతా అంశాలపై అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. వ్యక్తిగత భద్రతతో పాటు ఇతరుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం, చట్టాలను గౌరవించడం, సమస్యలను దాచిపెట్టకుండా సంబంధిత వ్యక్తుల దృష్టికి తీసుకురావడం ద్వారా సురక్షిత వాతావరణాన్ని ఏర్పరచుకోవచ్చని వివరించారు."ఈరోజు అవగాహన.. సురక్షితమైన రేపు" అనే సందేశంతో విద్యార్థుల్లో భద్రత, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల రక్షణకు మల్కాజ్‌గిరి పోలీసులు, షీ టీమ్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

# కవిత అక్కపై అనుచిత వ్యాఖ్యలు వ్యక్తి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

### టిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వీరమణి



**తాండూరు సెప్టెంబర్ 3(జనంసాక్షి)**టీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్కపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన అనిల్ కుమార్ అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం తాండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా నాయకురాలిగా ప్రజల కోసం పోరాడుతున్న కవిత అక్కపై వ్యక్తిగతంగా దూషిస్తూ, అనుచితంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఒక మహిళా నాయకురాలిపై ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ ఎస్ నాయకులు వీరమణి, పట్లోళ్ల అజయ్ కుమార్, కే. శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సివరేజ్ పనులతో దెబ్బతిన్న రోడ్లు

### సమస్య పరిష్కారానికి కృషి చేస్తా: మాజీ కార్పొరేటర్ శాంతి



**అల్వాల్, సెప్టెంబర్ 3(జనంసాక్షి):**లోతుకుంట లక్ష్మీనగర్ కాలనీలో సివరేజ్ రీమోడలింగ్ పనులతో దెబ్బతిన్న అంతర్గత రహదారులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సివరేజ్ రీమోడలింగ్ లైన్ ఏర్పాటు పనుల కారణంగా అంతర్గత రహదారులు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని శాంతి శ్రీనివాసరెడ్డి తెలిపారు.అలాగే కాలనీలో అంతర్గత రహదారుల అభివృద్ధితోపాటు విద్యుత్ దీపాల ఏర్పాటుకు కూడా ముందుండి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు మోహన్‌రెడ్డి, ఏసుదాసు, వేణుగోపాల్, స్థానిక నాయకులు నేమూరి శ్రీధర్‌గౌడ్, యాదగిరిగౌడ్, సాజిద్, అంజయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన వసతులు అందేలా చర్యలు

### మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 3(జనంసాక్షి)**విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణం సాయిపూర్ బాలికల ఎస్టీ హాస్టల్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, టిఫిన్ నాణ్యత మరియు వసతులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం ఎలా ఉంది, హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు 10వ వార్డు కౌన్సిలర్ పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

### జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్3(జనంసాక్షి)**రాజేంద్రనగర్: ప్రతి అభ్యంతరకరమైన ఓటరుకు నోటీసులు అందించి, సరైన ధ్రువపత్రాలతో అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎలక్టోల్ రిజిస్ట్రేషన్ అధికారి, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. గురువారం హైదర్‌గూడ డివిజన్‌లోని ఓటరు కేంద్రాలను ఆయన పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలు, వాటిని సిబ్బంది అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## 22ఎ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

### ఆర్డీవో కి వినతిపత్రం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 3(జనంసాక్షి)**తాండూరు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న భూముల అంశంపై తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆర్డీఓ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ పరిధిలోని రైతులు, పేద, మధ్యతరగతి ప్రజలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములు అకారణంగా 22ఎ జాబితాలో చేరడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్లు కాక, పట్టాదారు పాసుపుస్తకాలు రాక, బ్యాంకు రుణాలు రాక రైతులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ, వక్ఫ్ భూముల పేరుతో అర్హులైన రైతుల భూములను కూడా 22ఎ లో చేర్చడం సరికాదని, దీనిపై సమగ్ర విచారణ జరిపి, గ్రామాల వారీగా సర్వే చేసి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని కోరారు. నిజమైన అర్హులను గుర్తించి 22ఎ జాబితా నుండి తొలగించి, వారికి హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను కోరినట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బంట్వారం జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ డి. మల్లేష్




**బంట్వారం సెప్టెంబర్ 02 (జనం సాక్షి )**బంట్వారం మండల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని బంట్వారం గ్రామ సర్పంచ్ డి. మల్లేశం అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ... విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనిఫాంల పంపిణీతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### పారదర్శకంగా దరఖాస్తుల పరిశీలనకు సీఈఓ సుదర్శన్ రెడ్డి ఆదేశాలు

### మేడ్చల్ జిల్లాలో హియరింగ్ కేంద్రాల పరిశీలన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) 2026లో భాగంగా నోటీసుల హియరింగ్, పరిష్కార ప్రక్రియను వేగవంతంగా నిర్వహించి ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సి.సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని పలు హియరింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆయన, నిబంధనల మేరకు పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు), ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివి ప్యాట్) యంత్రాలు భద్రపరిచిన గోదామును రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కీసర మండలం నర్సంపల్లి, మేడ్చల్ మండలం మునీరాబాద్, దుండిగల్ మండలం దొమ్మరపోచంపల్లి ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్-2026 హియరింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఓటర్ల గుర్తింపు ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన, ధ్రువీకరణ విధానాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో మ్యాపింగ్ జరగని ఓటర్లు, ఓటరు కార్డుల్లో ఉన్న వ్యత్యాసాలకు సంబంధించిన దరఖాస్తుల



పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్‌కు హాజరైనప్పుడు వారి వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధ్రువీకరించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ఓటర్ల వివరాలు క్రమబద్ధంగా నమోదు అయ్యేలా సంబంధిత పత్రాల పరిశీలనలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేందుకు తగిన సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులు కొనసాగించాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించిన సీఈఓ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు నల్ల వెంకటరెడ్డి, శ్యాంసుందర్, ఏఈఆర్‌వోలు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పశుపోషణతో రైతులకు అధిక ఆదాయం




**హైదరాబాద్/రాజేంద్రనగర్, సెప్టెంబర్3(జనంసాక్షి):**శాస్త్రీయ పద్ధతుల్లో పశు పోషణ చేపట్టి రైతులు అధిక ఆదాయం పొందాలని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం సూచించింది. పశు శిక్షణ కేంద్రం ఆఫీసర్ ఇన్‌చార్జి డా. పి. అమరేశ్వరి సమన్వయంతో ములుగునూర్‌లో నిర్వహించిన రెండు రోజుల రైతు శిక్షణ కార్యక్రమంలో పశువుల ఆరోగ్యం, పోషణ, పశుగ్రాసాల ఉత్పత్తి, పశుసంపద ఆధారిత ఆదాయాభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. కిషన్ కుమార్, ములుగునూర్ సైంటిఫిక్ డైరెక్టర్ బాబు నాయక్, ఉపాధ్యక్షుడు జి. వీరయ్య, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. రెండు రోజుల శిక్షణలో రైతులకు పశువుల సంరక్షణ, సమతుల్య ఆహారం, పశుగ్రాసాల పెంపకం తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

## మొయినాబాద్ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల విజయోత్సవ ర్యాలీ



**మొయినాబాద్: జనం సాక్షి సెప్టెంబర్ 03:** ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మొయినాబాద్ మండలంలో అంబేద్కర్ విగ్రహం నుండి హిమాయత్ నగర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు, 500కే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 72 వేల ఉద్యోగాలు, ఫ్యూచర్ సిటీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వంటి పథకాలతో పేదల పార్టీగా కాంగ్రెస్ నిలిచిందన్నారు. కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ బురదజల్లుతోందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మా అన్నయ్యజిల్లా ఉపాధ్యక్షుడు మాడి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, మాజీ ఉప సర్పంచ్ దయాకర్ రెడ్డి సామ జగన్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, సెప్టెంబర్ 3 (జనం సాక్షి ) :** గ్రామ దేవతల చల్లని చూపు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్లెముని సువర్ణ నర్సింలు ఆధ్వర్యంలో పోచమ్మ, భవానీ మాత బోనాల వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ మహిళలు పసుపు, కుంకుమ, వేప కొమ్మలతో బోనాన్ని అలంకరించారు. శివసత్తుల పూనకాలు,డప్పు చప్పులతో గ్రామ వీధుల గుండా ఆలయాలకు తరలి వెళ్లి అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించు కొన్నారు. బోనాల వేడుకకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. గ్రామదేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్ల కరుణ కటాక్షం గ్రామ ప్రజలందరికీ పై ఉండి ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా పట్నం మహేందర్ రెడ్డి



**యాలాల సెప్టెంబర్ 3(జనంసాక్షి )**మండల పరిదిలోని జుంటుపల్లి గ్రామానికి చెందిన మ్యాదరి హనుమప్ప ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలు విరిగింది. తాండూరులోని బాలాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు ఆర్థిక సహాయం అవసరమైన నేపథ్యం లో ఈ విషయాన్ని పట్నం మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.55,000 ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును హనుమప్ప కుమారుడు రాములుకు అందజేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని, వారి కష్టాల్లో భాగస్వాములై అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనకు ఎల్‌బీనగర్‌లో కాంగ్రెస్ సంబరాలు

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలన సందర్భంగా ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మధు యాష్కీ గౌడ్ ఆదేశాల మేరకు ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డులో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ, పోచబోయిన సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, రైతు రుణమాఫీ, సన్నబియ్యానికి బోనస్, కొత్త రేషన్ కార్డులు, రేషన్ షాపుల్లో సన్నబియ్యం వంటి పథకాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, వేముల పృథ్వీ చౌదరి, అశోక్ గౌడ్, రామారావు, చెన్నగోని రవి, సునీల్ బాబు, శ్రీనాథ్, కడారి బాలకృష్ణ యాదవ్, గాంధీ నాయక్ కిషోర్ అంతటి



శ్రీనివాస్ గౌడ్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 1000 రోజుల ప్రజాపాలన.. తెలంగాణ ప్రగతికి కొత్త దిశ

### సంక్షేమం నుంచి మౌలిక వసతుల వరకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పరుగులు

### షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడుపల్లి పెంటారెడ్డి

**షాబాద్, సెప్టెంబర్ 3(జనం సాక్షి);** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజాపాలన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడుపల్లి పెంటారెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమాల గురించి గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల వరకు వైద్య సహాయం,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక అండ,కులగణన ద్వారా సామాజిక న్యాయానికి బలమైన అడుగు,500కే ఎల్పీజీ సిలిండర్, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు, కొత్త రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి చర్యలు,హెచ్ఏఎం విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణం ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల కనెక్టివిటీ మెరుగుదల,రీజినల్ రింగ్ రోడ్ కోసం భూ సేకరణ ప్రక్రియకు



చర్యలు, మెట్రో రైలు విస్తరణ పనులకు వేగం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంపై మిగిల్చిన భారీ ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ ఇన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శన మన్నారు. అదే సమయంలో ధరణి, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు తదితర అంశాల్లో బీఆర్ఎస్ పాలనపై వచ్చిన అవినీతి, అవకతవకల ఆరోపణలకు ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వపాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రచారాలు కాదు ప్రజల జీవితాల్లో కనిపిస్తున్న మార్పే ప్రజాపాలనకు అసలైన నిదర్శనం అని అన్నారు. రైతులు, మహిళలు, పేదలు, యువతతో పాటు తెలంగాణ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన గుండె లయ సమస్యకు 3డీ మ్యాపింగ్‌తో చికిత్స

### ప్రమాదకర ప్రాంతంలో విజయవంతంగా అబ్లేషన్ చేసిన నిమ్స్ వైద్యులు

**అమీర్‌పేట్/పంజాగుట్ట సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** అత్యంత సున్నితమైన, ప్రమాదకర ప్రాంతంలో ఏర్పడిన అరుదైన గుండె లయ సమస్యకు నిమ్స్ వైద్యులు అత్యాధునిక 3డీ ఎలక్ట్రోఅనాటమికల్ మ్యాపింగ్ సాయంతో విజయవంతంగా చికిత్స అందించారు. 30 ఏళ్ల దినకూలీకి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ (=ఖీూ) నిర్వహించి గుండె లయను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. తెలంగాణకు చెందిన సదరు యువకుడికి రెండేళ్లుగా శ్రమ చేసినప్పుడు ఆయాసం, ఛాతినొప్పి వస్తుండేది. హైదరాబాద్‌లోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకోగా తరచుగా వెంట్రిక్యులర్ ప్రీమెచ్యూర్ కాంప్లెక్సెస్ (వూజం) ఉన్నట్లు గుర్తించారు. మందులు వాడినప్పటికీ సమస్య కొనసాగింది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు అయ్యే ఖర్చును భరించే స్థోమత లేక చివరకు నిమ్స్‌ను ఆశ్రయించాడు. 57 శాతం వూజ బర్డెన్..నిమ్స్ కార్డియాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఓ. సాయి సతీష్ ఆధ్వర్యంలో 2డీ ఎకో, కార్డియాక్ ౧ాజు స్కాన్, హోల్టర్ మానిటరింగ్ తదితర పరీక్షలు నిర్వహించారు. హోల్టర్ పరీక్షలో ఏకంగా 57 శాతం వూజ బర్డెన్ ఉన్నట్లు గుర్తించారు. వూజలతో పాటు పదేపదే చీూఎ రావడంతో 3డీ మ్యాపింగ్‌తో ఙూూ, =ఖీూ చేయాలని నిర్ణయించారు. కరోనరీ ధమనికి అత్యంత సమీపంలో..ఆగస్టు 24న డాక్టర్ ఓ. సాయి సతీష్ నేతృత్వంలోని వైద్య



బృందం చికిత్స చేపట్టింది. 3డీ మ్యాపింగ్‌లో అసాధారణ విద్యుత్ సంకేతాలు ఉత్పత్తి అవుతున్న ప్రాంతం బృహద్ధమని కవాటంలోని లెఫ్ట్ కరోనరీ కస్ప్ కింద, కీలకమైన ఎడమ కరోనరీ ధమనికి అత్యంత సమీపంలో ఉన్నట్లు గుర్తించారు.. కరోనరీ ధమనికి ఎలాంటి నష్టం కలగకుండా అసాధారణ విద్యుత్ కేంద్రాన్ని విజయవంతంగా తొలగించారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా..చికిత్స అనంతరం రోగి ఎలాంటి సమస్యలు లేకుండా కోలుకున్నాడు. ఈసీజీ, హోల్టర్ పరీక్షల్లో వూజలు నియంత్రణలోకి వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఎంపికైన రోగుల్లో 3డీ ఙూూ, =ఖీూ వంటి చికిత్సలతో సమస్యను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. వైద్య బృందం డా. ఓ. సాయి సతీష్, డా. హేమంత్, డా. నియూష, డా. జగదీష్, డా. సాయి హరి, ఈపీ టెక్నీషియన్లు శ్రీమతి ప్రమీల, ప్రవీణ్, నర్సింగ్ అధికారులు శ్రీమతి సిద్దమ్మ, మీనా కుమారి తదితరులు చికిత్సలో పాల్గొన్నారు.

# 22ఏ బాధితులకు న్యాయం చేయాలి

### బీఆర్ఎస్ పోరుబాటలో శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**నాగోల్ బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా నాగోల్ డివిజన్ రాక్‌టౌన్ కాలనీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించి కొనుగోలు చేసిన ప్లాట్లను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని ఆయన విమర్శించారు. అక్రమంగా 22ఏ జాబితాలో చేర్చిన భూములను పరిశీలించి వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరుబాట కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు అనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, మహేష్‌రెడ్డి, సతీష్‌యాదవ్, పల్ల శిల్పారెడ్డి, పోచంపల్లి రాజేందర్‌రెడ్డి, మద్దెల వినయ్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, రేవంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బడా గణేష్ వద్ద ఘనంగా సుదర్శన యాగం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన తలసాని శ్రీనివాస్ యాదవ్, మన్నె గోవర్ధన్ రెడ్డి



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :** ఖైరతాబాద్ డివిజన్‌లోని ప్రసిద్ధ బడా గణేష్ వద్ద గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో సుదర్శన యాగాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజ లు నిర్వహించి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. గణే ష్ ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ్ కమి టీ సభ్యులను మన్నె గోవర్ధన్ రెడ్డి అభినందించా రు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, బడా గణేష్ చైర్మన్ రాజకుమార్, మాజీ డివిజన్ అధ్యక్షులు గజ్జెల ఆనంద్, ప్రభాకర్ రెడ్డి, వినమాధురి, మహేష్ యా దవ్, మహేందర్ బాబు, రవికాంత్ రెడ్డి, శ్రీనివాస్, బాలు, కన్నా యాదవ్, దీపు, మొగల్ తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుడమి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్3(జనంసాక్షి):**ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలోని పుడమి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ముస్తాబై సందడి చేశారు. పాఠశాల ఆవరణ కృష్ణ నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. రాజు, స్కూల్ ఇంచార్జ్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరుణోదయ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**రాజేంద్రనగర్,సెప్టెంబర్3(జనంసాక్షి):**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కిస్మత్‌పూర్ 122 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం అరుణోదయ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుర్ర రవీందర్, ప్రసాద్ యాదవ్, నరసింహ గౌడ్, మాచన్‌పల్లి సాయి గౌడ్, శివ, వెలుగని ప్రవీణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యారట్‌లేన్‌లో పేటీఎం భాగస్వామ్యం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :** పేటీఎం (వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్) క్యారట్ లేన్‌తో భాగస్వామ్యం ద్వారా తన ప్లాట్‌ఫామ్‌లో రింగ్స్, చెవిపోగులు, పెండెంట్లు, నెక్లెస్‌లు, గాజులు, బ్రేస్‌లెట్లు తదితర ఆభరణాలను అందుబాటులోకి తెచ్చిందని పేటీఎం వైస్ ప్రెసిడెంట్ వీర్ మిశ్రా గురు వారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిజిటల్ గోల్డ్‌ను ఆభరణాల కొనుగోలుకు వినియోగించే సౌకర్యాన్ని కల్పిస్తున్నా మని తెలిపారు. డిజిటల్ గోల్డ్‌ను ఆభరణాలుగా మార్చుకునే అవకాశం వినియోగదారులకు లభి స్తోందన్నారు. క్యారట్‌లేన్ ప్యాకేజింగ్, ఆర్డర్ పూర్తి చేయడం, హోమ్ డెలివరీని నిర్వహించనుందని తెలిపారు.